www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 18, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



# అనుకున్నది సాధించావు..
# యశస్వినీరెడ్డి

## పాలకుర్తికి ఆరు చెక్‌డ్యామ్‌లు మంజూరు

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించిన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)–ఫిబ్రవరి 17:**

అనుకున్నది సాధించి పాలకుర్తి నియోజకవర్గానికి ఆరు చెక్ డ్యామ్‌లు మంజూరు చేయించిన తీరు ప్రశంసనీయమని రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. సోమవారం హైదరాబాదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో కొడకండ్ల మండలానికి 2, తొర్రూర్ కు 1, పాలకుర్తి మండలానికి 3 చెక్‌డ్యామ్‌లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. సుమారు రూ.31కోట్ల వ్యయంతో ఆరు చెక్‌డ్యామ్‌ల మంజూరు, స్థానిక రైతులకు మరియు పల్లె ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతుందన్నారు. వ్యవసాయ కార్యకలాపాలకు నిరంతర నీటి సరఫరా చేకూరుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ల మంజూరులో వారి సహకారం, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పడానికి ఇవి నిదర్శనమని పేర్కొన్నారు. అదనంగా, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని అన్నారు. ఈ చెక్‌డ్యామ్‌లు పూర్తయిన తర్వాత, పంటల దిగుబడి పెరుగుదల, రైతుల ఆర్థిక స్థితి మెరుగుదల, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.




## మరిపెడ పోలీస్ స్టేషన్‌లో
# ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి
- అక్రమ ఇసుక రవాణాకు నోఛాన్స్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/సైదులు)–ఫిబ్రవరి 17:**

ఈ రోజు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల విధానాన్ని మిగతా 2లో..

# ఇచ్చిన మాటకు కట్టుబడిన
# ఝాన్సీ యశస్వినిరెడ్డి

## నూతన 108 అంబులెన్స్ వాహనం మంజూరు






**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు –ఫిబ్రవరి 17:**

పెద్దవంగర మండల ప్రజలకు త్వరలో అంబులెన్స్ మంజూరు చెపిస్తానని మాట ఇచ్చి నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని మంజూరు చేపించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ అంబులెన్స్ సౌకర్యం మండలంలో అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపా రు. సీఎం రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి వర్యులు పొంగులేటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనరసిం హ గార్ల సహకారంతో ఈ అంబులెన్స్‌ను అందించగలిగామని, ఇది ప్రజలకు సమ యానుకూల వైద్య సేవలను అందిం చేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ క్రమంలో మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని ప్రజల ఆరోగ్య భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.





## మరిపెడ పోలీస్ స్టేషన్‌లో

# ఎస్పీ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి..)

పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెల గాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను



అడిగి తెలుసుకు న్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరి ష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తె లిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారు లు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృత స్థా యిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఇసు క అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహా రించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐసతీష్ ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమాలపై ఫిర్యాదు

- కంపెనీ కార్యకలాపాలపై తక్షణ పర్యావరణ ఆడిట్ నిర్వహించాలి
- కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి రాచాల విజ్ఞప్తి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

అనధికార నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి ఆక్రమణ, పర్యావరణ ఉల్లంఘ నల కు పాల్పడుతున్న స్నేహ చికెన్ పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎ సి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలోని కేంద్ర కాలుష్య నియంత్రణ మం డలి సభ్య కార్యదర్శిని కలిసి కంపెనీ చేస్తు న్న అక్రమాలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్నేహ చికెన్ పరిశ్రమ యొక్క తనిఖీ చేయని కార్య కలాపాలు పర్యావరణ క్షీణతకు, సహజ వనరుల క్షీణతకు స్థానిక సమాజానికి తీ వ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు కారణమవు తున్నాయని, ఈ ఉల్లంఘనలపై బాధిత రై తులు, నిర్వాసితులు ఆందోళనలు చేసిన ప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకో




వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్నే హ చికెన్ పరిశ్రమకు వ్యతిరేకంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జోక్యం చేసుకుని తక్షణ పరిష్కార చర్యలను ప్రా రంభించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం లోని వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లిలో గల శంకర సముద్రం రిజ ర్వాయర్ నుంచి స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమం గా నీటిని తీసుకెళ్తుందని, దీనివల్ల సాగు నీరు, తాగునీరు కోసం రిజర్వాయర్‌పై ఆధా రపడిన స్థానిక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ నీరు, భూమి, చెట్ల చట్టం (వాల్టా), 2002 రిజర్వాయర్ నీటి పారి శ్రామిక వినియోగం వ్యవసాయ, తాగునీటి అవసరాలకు రాజీ పడకూడదని ఆదేశించిం దని, అయినప్పటికీ కంపెనీ ప్రతిరోజూ లక్ష ల లీటర్లను దౌర్జన్యంగా తీసుకెళ్తుందన్నారు. స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ దాని కార్యకలాపా లపై తక్షణ పర్యావరణ ఆడిట్ నిర్వహించా లని విజ్ఞప్తి చేశారు. శంకర సముద్రం రిజ ర్వాయర్ కోసం నీటి వెలికితీత అనుమతు లను తనిఖీ చేసి, పర్యవరణ ఉల్లంఘనలపై దర్యాప్తు చేసి పరిశ్రమకు అవసరమైన షోకా జ్ నోటీసులు జారీ చేయమని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదే శించాలని కోరారు. పర్యావరణానికి మరిం త నష్టం జరగకుండా నిరోధించడానికి అవ సరమైన కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్మూలన చర్యలు అమలులో ఉన్నాయో లేదో నిర్ధారించుకొని, వెల్టూరు గ్రామంలో అక్రమంగా ఆక్రమించబడిన ప్రభుత్వ భూ మిని పునరుద్ధరించడానికి, భూమి ఆక్రమణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కౌడిపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కౌడిపల్లి మండల కేంద్రమైన ప్రభుత్వాసుపత్రి వద్ద కేక్ కటింగ్ చేస్తూ రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది దీనిలో ముఖ్య అతిథులుగా, బిఆర్ఎస్ అధ్యక్షుడు సిహెచ్ దుర్గారెడ్డి ,దివ్య మైపాల్ రెడ్డి, గౌరెడ్డి, మాజీ సర్పంచ్ కాంత పురుషోత్తం, మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, జడ్పిటిసి కవిత అమర్ సింగ్, యువ నాయకులు పోలా నవీన్, యెమ్ సందీప్ కుమార్, నవీన్ పాల్గొన్నారు.



# చిన్నారులకు ఆశీర్వాదాలు



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన కల్పన, సుమన్ రెడ్డి దంపతుల కూతుళ్లు యశస్విని, సహస్రల పుట్టు చీర కార్యక్రమం సోమవారం వనపర్తిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఆయన తనయుడు డాక్టర్ ఆదిత్య రెడ్డిలు వేర్వేరుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించి కానుకలు అందజేశారు. కాగా చిన్నారెడ్డితో గత కొంతకాలంగా సుమన్ రెడ్డి అంగరక్షకుడిగా విధులు నిర్వహిస్తుండడంతో చిన్నారెడ్డితో పాటు ఆయన తనయుడు హాజరై చిన్నారులతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, న్యాయవాది బాబా, అబ్దుల్లా, రవి కిరణ్, విజయ్ బాబు, వెంకటేష్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన

# లబ్ధిదారుల ఎంపిక త్వరగా చేపట్టండి

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారుల ఎంపికను త్వరగా చేపట్టాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు ను కలిసి ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. దేశంలో కార్పోరేట్ వ్యవస్థ ధాటికి ప్రాబల్యం కోల్పోతున్న 18 గ్రామీణ చేతి వృత్తులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన తో దళారీ వ్యవస్థకు అవకాశం లేకుండా ఆన్లైన్ దరఖాస్తులను స్థానిక సంస్థల ద్వారా గుర్తించి లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. చేతివృత్తుల వారికి శిక్షణ సమయంలో రోజుకు 500 అలాగే గౌరవ వేతనం కింద 15000 టూల్ కిట్ సర్టిఫికెట్ అందజేసి బ్యాంకుల ద్వారా 18 నెలల వ్యవధిలో లక్ష రూపాయలు రెండవ దశలో 30 నెలల వ్యవధితో మూడు లక్షలు ఇప్పించే విధంగా విశ్వకర్మ యోజనలో లబ్ధి పొందేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయ లోపంతో శిక్షణకు తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు తిరుపతయ్య మోడల్ శ్రీనివాసులు వడ్డే వెంకటయ్య రామకృష్ణ పెద్ది రమేష్ కోటి కురుమయ్య వెంకటేష్ యాదగిరి వీరేష్ బోయరాజు కొమ్ము మాసయ్య పడాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణతోనే కెసిఆర్‌కు పేగుబంధం

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- వనపర్తి జిల్లాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి (ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

తెలంగాణతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేగు బంధం ముడిపడి ఉందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లాలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వాసంతి, నిరం జన్ రెడ్డి దంపతులు వారి వ్యవసాయ క్షేత్రం లో మొక్కలు నాటి వ్యవసాయ కార్మికులకు మిఠాయిలు పంచి పెట్టారు.



అనంతరం ఆ యన మాట్లాడుతూ 14 ఏళ్ల సుదీర్ఘ పోరా టం తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులు మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. అలాగే పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ నేతృత్వం లో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేక్ కోసి చెట్లు నాటారు. కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, బి.లక్ష్మయ్య, కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో
# ఘనంగా యాన్యువల్ డే సెలబ్రేషన్స్

ఫోకస్ న్యూస్ (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-ఫిబ్రవరి 17:

సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్ గ్రామంలో శ్రీ మహాత్మ జ్యోతిబాయ్ పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ గురుకుల పాఠశాల యందు బాల బాలికల అన్యువల్ డే సెలబ్రే షన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కె.స్రవంతి జ్యో తి ప్రజ్వలన వెలిగించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను, దేశభక్తి గేయాలను ఆలపించారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆక ర్షించాయి. తదుపరి ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి తమ తమ సందేశాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి.మహేశ్వరి, హిమబిందు, మునియమ్మ, మునేశ్వరి అధ్యాపక బృందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న మెగా జాబ్‌మేళా

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-ఫిబ్రవరి 17:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని బలమూరు మండలం కొండనాగుల గ్రామంలో శ్రీ ఉమా మహేశ్వరి పభుత్వ డిగ్రీ కళాశాలలో 20 ఫిబ్రవరి 2025 గురువారం రోజున ఐక్య, మరియు టీ ఎస్ కే సి ఆధ్వర్యంలో/ వివిధ కంపెనీల వారు మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ జాబ్ మేళకు 10వ తరగతి నుండి డిగ్రీ, పూర్తి చేసిన వారు, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అందరూ ఈ జాబ్ మేళలో పాల్గొన వచ్చును అని అన్నారు. ఇట్టి మెగా జాబ్ మేళ లో పాల్గొనే మెగా కంపెనీలు 1) టెక్ మహేంద్ర 2)జెన్ పాక్ట్ 3)విప్రో 4)వి ఎల్, ర్ పర్టిలైజర్స్ 5)ముత్తుట్ ఫైనాన్స్ 6)అపోలో పార్మసీ 7) ఏ వి ఎస్ సిల్క్ అకాడమీ 8) హెచ్. ఎస్ . బి సి 9) హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు 10) 2050 హెల్త్ కేర్ 11) జీనియస్ కన్సల్టేన్సీ మొదలైన కంపెనీల వారు పాల్గొంటారు అని తెలియజేశారు. కళాశాలకు ఇంటర్వ్యూకు వచ్చేవారు, 10, ఇంటర్, డిగ్రీ మార్క్స్ మెమో మరియు డిగ్రీ చివరి సంవత్సరం వారు 5వ సెమిస్టరు మార్క్స్ మెమో ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్, 5 సెట్స్ రెస్యూమ్స్ కాపీలు తీసుకొని కళాశాలకు హాజరు కావాలని తెలియ జేశారు. ఉద్యోగ అర్హత కలిగినవారికి జీతం:- 20వేల నుండి -25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. వివరాలకు 7075055878, 81886064771, 9010604235 నెంబర్లను సంప్రదించగలరు అని ప్రిన్సిపాల్ కోరారు.

## దొంగతనానికి పాల్పడింది
# మహిళలేనా?



అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-ఫిబ్రవరి 17:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఆదివారం రాత్రి ఒక ఇంట్లోకి దొంగలు చొరబడి హల్చల్ చేసి మహిళ పై ఉన్న పుస్తెలతాడును లాక్కొన్న ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు ధరణి తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం పొద్దుపోయిన తర్వాత ఇంట్లో నేను ఒక్కదానినే ఉన్నానని ఆ క్రమంలో ఇద్దరు గుర్తు తెలియని మహిళలు అద్దెకిచ్చే గదులు ఉన్నాయా అని ఇంటిలోకి వచ్చారన్నారు. వారితో రెండు నిమిషాలు మాట్లాడి అనంతరం గదులు చూపిస్తుండగా ఉన్నట్టుండి ఆ ఇద్దరు మహిళలు తనపై దాడి చేసి తన మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కొని గందరగోళం సృష్టించారన్నారు.

ఈ క్రమంలో నీవు అరిచినా, ఎవరికైనా ఫోన్ చేసినా చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ తప్పించుకొని పారిపోయారన్నారు. తదుపరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అచ్చంపేట ఎస్సై రమేష్, సీఐ రవీందర్లు ఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలితో జరిగిన సంఘటన నపై ఆరా తీశారు. ఆ మహిళా దొంగలు సీసీ ఫుటేజ్ లో వెనుక వైపు నుంచి నమోదు కావడంతో ఆ వ్యక్తులు ఎవరనేది గుర్తించడం కాస్త ఇబ్బందిగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

**వారు మహిళా దొంగలేనా..?**

అచ్చంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఆదివారం రాత్రి చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళా దొంగలు నిజంగా వారు మహిళా దొంగలేనా ? లేక పురుషులే మహిళల వేషంలో వచ్చి దొంగతనానికి పాల్పడ్డారా ? సీసీ ఫుటేజ్ లలో వారు వెళుతున్న తీరు మహిళలు లాగా లేరని, పురుషులే మహిళల మాదిరిగా మారువేషం వేసుకొని ఉండొచ్చని కాలనీవాసులు, పట్టణ ప్రజలు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.



# శ్రీ సంగమేశ్వర ఆలయ 10వ వార్షికోత్సవాలు

- సామూహిక 108 కలశాల ఊరేగింపు.. పల్లకి సేవ..

ఫోకస్ న్యూస్ (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-ఫిబ్రవరి 17:

పట్టణంలోని స్థానిక శ్రీసంగమేశ్వర మందిరం 10వ వార్షికోత్సవ ఉత్సవాలను సోమవారం నాడు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో ఆలయ పూజారులు జి మోహన్రావు. బిఎన్.శంకర్రావు నారాయణరావుల ఆధ్వర్యంలో ఉదయం దీపా స్థాపన . ధ్వజారోహణం. గణపతిపూజ. స్వస్తి పుణ్య వాచనం. హెూమం. పూర్ణావతి తదితరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం సామూహిక మహిళల చే108కళాశాల ఊరేగింపును స్థానిక గాంధీ చౌక్ల మీదగా డప్పు వాయిద్యాలు శివ స్వాముల భజన కార్యక్రమం ద్వారా ఆలయం చేరుకొని కలశాల నీటితో వారికి అభిషేకం చేశారు. చేశారు ఆలయంలో మడుగుల సర్వోత్తమ శర్మ ఆధ్వర్యంలో హెూమం. పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ లక్ష్మీ నరసింహ బుక్ స్టాల్ మల్లికార్జున పూర్ణచందర్ గుప్తా సౌజన్యంతోచేశారు . గాండ్ల సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఆకుల శివకుమార్ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 6 గంటలకు పల్లకి సేవ. 8 గంటల నుండి భజన భక్త బృందం ఆధ్వర్యంలో తెల్లవారులు భజన కార్యక్రమం ద్వారా ఆలయ పదో వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో. ఆలయ భక్త బృందం మారేపల్లి శివకుమార్. మునిగి మల్లేశం. సుధాకర్. నరసింహారెడ్డి. సంగమేశ్వర్ రెడ్డి. శంకర్ గౌడ్. పరమేశ్వర్. రాజన్న స్వామి. సంగమేష్ స్వామి. మల్లేశం స్వామి. తదితర శివ స్వాములు ఆలయ కమిటీ భక్త బృందం పాల్గొన్నారు.








# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-ఫిబ్రవరి 17:**

బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి తెలంగాణ జాతిపిత కెసిఆర్ పుట్టిన రోజు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వి.రామచంద్రయ్య శర్మ,మాజీ మార్కెట్ చైర్మన్ తొర్రూర్ కేతిరెడ్డి సోమ నరసింహారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, కనుకుంట్ల వెంకన్న, యూత్ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటీసీలు విశ్వనాధుల జ్ఞానేశ్వరచారి, దంతాలపల్లి సాయిలు, జాటోతు హేమాని, ఎర్ర వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ లు,%ా%. రాము,ఎం శ్రీనివాస్,మండల కోఆప్షన్ నెంబర్ ఎండీ మాజీ బోద్దిన్, గ్రామ రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణారెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ అనపురం రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు-పాలకొండ కృష్ణమూర్తి శర్మ, నిమ్మల విజయ, కేశబోయిన కుమారస్వామి ఆంగోత్ సీత్యా నాయక్, మండల యూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కాసాని హరీష్,కూతురు అనుదీప్, యూత్ నాయకులు-దుంపల వేణు, మైలపాక అనిల్, యం.సతీష్, యూత్ నాయకులు ఎండీ.కైర్, ఈదురు మల్లేష్, ఆంగోతు శంకర్, పాశం రమేష్, రాపోలు దేవేందర్, మహంకాళి యాకయ్య, ఏదునూరి లచ్చయ్య, మండల ప్రచార కార్యదర్శి, గద్దల వెంకన్న, గణేష్ పాల్గొన్నారు.



# రక్షిత మహిళా సొసైటీకి రూ.50వేల ఆర్థిక సహాయం

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-ఫిబ్రవరి 17:**

అచ్చంపేట పట్టణంలో రక్షిత మహిళా సొసైటీ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కొరకై తమ సిబిఎం ట్రస్ట్ నుండి 50 వేల రూపాయలను రక్షిత మహిళా సొసైటీకి అందజేసిన సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యొక్క సొసైటీ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళా మణులకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ మరియు శిక్షణ సర్టిఫికెట్లను సొసైటీ సభ్యులతో కలిసి సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. మహిళా అభివృద్ధికి,మహిళా సాధికారతే లక్ష్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ వంతు గా సీబీఎం ట్రస్ట్ నుండి సహాయ సహకారాలు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది అన్నారు.




### శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర బ్రహ్మోత్సవాలను

# విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-ఫిబ్రవరి 17:**

పదర మండలం జ్యోతి నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం రాయలగండీ బ్రహ్మోత్సవాలు జాతర ఏర్పాట్లు పై సంబంధిత శాఖ అధికారులు మరియు దేవస్థాన కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం అచ్చంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.మార్చి 4వ తేదీ నుండి జరిగే శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్ ,పంచాయతీ రాజ్, హెల్త్, పోలీస్ ,సం బంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాట్లు సిద్ధం చేయా లని అధికారులకు ఆదేశించారు.జాతరకు వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం ఇతర వసతులుకల్పించాలి , ఐదు రోజులపాటు జరిగే ఈ యొక్క జాతర కు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతున్నారు కాబట్టి ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర దేవస్థాన చైర్మన్ నరసింహా, పదర మండలం ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు దేవస్థాన కమిటీ సభ్యులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.






### గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో

# పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-ఫిబ్రవరి 17:**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణం లోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఉన్నంత పాఠశాల లో 10వ తరగతి అభ్యాసిస్తున్న విద్యార్థుల యొక్క ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కోసం నాగర్ కర్నూలు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ప్యానల్ టీం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పానల్ టెన్స్ సభ్యులు విద్యార్థుల యొక్క ప్రాజెక్టు వర్క్స్ అసైన్మెంట్ నోట్స్ వెరిఫికేషన్ చేయడం జరిగినది. పానల్ టీం జిల్లా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాల గజిటెడ్ హెడ్మాస్టర్ సరళ, అదేవిధంగా వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పరిశీలించడం జరిగినది. పాఠశాల తరపున గెజిటెడ్ హెడ్మాస్టర్ సరళకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగస్వామి శాలువతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల సిబ్బంది మరియు ప్యానల్ టీం సభ్యులు బాబురావు ధన్సింగ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 17:**

త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షలో విద్యార్థినీలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని విధాల వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షలో మంచి ఫలితాలు సాధించి పాఠశాల,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ఎస్ఓ బి. శైలజ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.